WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA

సంపుటి:01 | సంచిక:295 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | పేజీలు:04 | తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 15-03-2026 | వెల రూ.4.00

విలేఖర్లు కావలెను

తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు నియోజకవర్గాలు మండలాల వారీగా "తెలుగుజ్యోతి" జాతీయ దినపత్రిక కు రిపోర్టర్లు కావలెను
ఎటువంటి యాడ్ టార్గెట్లు లేవు,
క్యాలెండర్ టార్గెట్లు లేవు,
9700959506
www.telugujyothinews. com

మమత సర్కార్ కు
కౌంట్ డౌన్ ప్రారంభమైంది

బంగాల్‌లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు: మోదీ

ఎన్నికల వేళ బంగాల్‌లో రూ.18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోదీ

తెలుగు జ్యోతి,డెస్క్

అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎస్ఐఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్)ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు.మరోవైపు, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం రాజకీయ

మూసీ ప్రాజెక్టు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

తెలుగు జ్యోతి,హైదరాబాద్

ఖజానాలో డబ్బులు లేవంటూనే, వేలకోట్ల రూపాయలతో మూసీ ప్రాజెక్టును చేపడతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి వ్యవహారం చాలా వింతగా ఉందని అన్నారు. తినడానికి మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె అన్నట్లుగా ఆయన తీరు ఉందని ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో వేల కోట్లు

తెలంగాణలో
వంటగ్యాస్ కొరత లేదు

ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలుగు జ్యోతి,హైదరాబాద్

తెలంగాణలో వంటగ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతాయని లేదా కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో ముందుగానే ఎక్కువగా బుక్ చేసుకుంటున్నారని, దీనితో సాధారణం కంటే రెట్టింపు సిలిండర్లు బుక్ అవుతున్నాయని



ఆయిల్ పామ్
పంట వేయండి...

మార్కెట్ సమస్య లేదు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

తెలుగు జ్యోతి,హైదరాబాద్

రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదని అన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని వెల్లడించారు. సిద్దిపేట, జనగామ జిల్లాలో మంత్రి

మూసీలో మంచినీరు పారేలా చేస్తామంటే
విపక్షాలు అడ్డుకోవడమేంటి

హయత్‌నగర్‌లో రోడ్డు విస్తరణ పనులకు మంత్రి కోమటిరెడ్డి శంకుస్థాపన

విజయవాడ హైవే కోకపేట్‌కు మించి అభివృద్ధి చెందుతుందన్న మంత్రి

మూసి పునరుజ్జీవనం చేయాలని వెల్లడి

తెలుగు జ్యోతి,డెస్క్

హయత్ నగర్, ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్ వాసులకు హైదరాబాద్ – విజయవాడ రహదారి విస్తరణతో కోకాపేట లాంటి డిమాండ్ రాబోతుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు
'ATM'లా మారిపోయింది

భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు

పంజాబ్ అప్పులు, మాదకద్రవ్యాలు, మత మార్పిడులు, అవినీతికి నిలయంగా మారిందంటూ ఘాటు వ్యాఖ్యలు

తెలుగు జ్యోతి,డెస్క్

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. భగవంత్ మాన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ఆ పార్టీ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఒక 'ఊపీ'లా మారిపోయిందని షా ఆరోపించారు. అప్పులు, డ్రగ్స్, అక్రమ మత మార్పిడులు, అవినీతి, గ్యాంగ్‌స్టర్ల అరాచకాలతో పంజాబ్ నాశనమైందన్నారు. మాదకద్రవ్యాల సమస్య నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయగలిగే శక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రమే ఉందన్నారు.శనివారం పంజాబ్‌లోని మోగా జిల్లా, కిల్లి చాహ్లాన్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో

లేని గ్యాస్ కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు

తెలుగు జ్యోతి,హైదరాబాద్

గ్యాస్ కొరత, మూసీ ప్రాజెక్టు అంశాలపై ప్రభుత్వ తీరును తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో అసలు గ్యాస్ కొరత అనేదే లేదని స్పష్టం చేసిన ఆయన, కొంతమంది కావాలనే లేని కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు.

కొండగట్టు వరకు
10 వేల మందితో

కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 10 వేల మందితో పాదయాత్రను ప్రారంభించిన బండి సంజయ్

తెలుగు జ్యోతి,కరీంనగర్

కేంద్ర మంత్రి బండి సంజయ్ తన మొక్కును తీర్చుకునేందుకు కరీంనగర్ నుండి కొండగట్టు వరకు 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట పాదయాత్రను చేపట్టారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటే నూతన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టుకు

భారత్‌కు సవాల్‌గా మారిన 'బ్రిక్స్'లో ఏకాభిప్రాయం

పశ్చిమాసియా సంక్షోభంపై బ్రిక్స్ వ్యవహరిస్తున్న తీరుపై స్పందించిన భారత్

కూటమి దేశాలను ఏకతాటిపైకి తేవడం కీలక ప్రకటన

ఇంధన భద్రత కోసం అన్ని దేశాలను సంప్రదిస్తున్నట్లు వెల్లడి

2

30 రోజుల వీసా పొడిగింపు..

విదేశీయులకు గుడ్ న్యూస్ చెప్పిన భారత్

తెలుగు జ్యోతి,హైదరాబాద్

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం విదేశీయులకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయాలు తీసుకుంది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం

సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు
ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

తెలుగు జ్యోతి,హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన

ALL ARE CONTINUE 2 PAGE

మూసీ ప్రాజెక్టు...

మొదటి పేజీ రువాయి

దండుకుంటామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని ఒకవైపు చెబుతూనే, మరొకవైపు మూసీ ప్రాజెక్టును చేపడతానని చెప్పడమేమిటని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీ సుందరీకరణ చేపట్టారని వెల్లడించారు. అసలు మూసీ మురికి కూపంగా మారింది కాంగ్రెస్ హయాంలోనే అని ముఖ్యమంత్రి గుర్తించాలని అన్నారు. మూసీ పునరుజ్జీవంపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.నిన్న ముఖ్యమంత్రి మాట్లాడిన సమయంలో, మూసీ బాధితులకు ఉపశమనం ఇచ్చే ప్రకటన ఏదైనా చేస్తారా అని చూశామని, కానీ ఆ ప్రస్తావనే లేదని విమర్శించారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని ముఖ్యమంత్రి చెబుతున్నారని, రైతుబంధు, రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఇచ్చేందుకు డబ్బులు లేవని చెప్పారని, కానీ ఇప్పుడు మూసీ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2 వేల కిలోమీటర్ల నమామి గంగే ప్రాజెక్టు ఖర్చు రూ.42,500 కోట్లు అని, గుజరాత్ సబర్మతికి అయిన ఖర్చు రూ.7 వేల కోట్లు అని గుర్తు చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. అందాల పోటీలు నిర్వహించడానికి రూ.200 కోట్లు ఖర్చు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, హామీల అమలుకు మాత్రం డబ్బులు లేవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో ఒక్క ఇంటినైనా నిర్మించిందా అని ప్రశ్నించారు.

తెలంగాణలో

వంటగ్యాస్ కొరత లేదు

మొదటి పేజీ రువాయి

తెలిపారు. తెలంగాణలో గృహ అవసరాలకు ఎలాంటి వంటగ్యాస్ కొరత లేదని, వాణిజ్య సిలిండర్ల కొరత మాత్రమే ఉందని తెలిపారు.
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని, ప్రస్తుత పరిస్థితులపై వారితో చర్చించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో 1.3 కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారులు ఉన్నట్లు వెల్లడించారు. దీపం పథకం కింద 28 లక్షల మంది ఎల్పీజీని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. గృహ వినియోగదారులు ప్రతి నెల 60 లక్షల సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు చెప్పారు.

భారత్‌కు సవాల్‌గా మారిన 'బ్రిక్స్'లో ఏకాభిప్రాయం

మొదటి పేజీ రువాయి

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై బ్రిక్స్ కూటమిలో ఒక ఉమ్మడి నిర్ణయానికి రావడం సవాలుగా మారిందని భారత్ పేర్కొంది. సభ్య దేశాల మధ్య ఉన్న భిన్నమైన అభిప్రాయాల వల్లే ఏకాభిప్రాయం కుదరడం లేదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం మీడియాతో మాట్లాడారు. బ్రిక్స్ కూటమిలోని కొన్ని సభ్య దేశాలు పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏ దేశం పేరును ఆయన నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఇటీవల జరిగిన పరిణామాలు కూటమిలోని ఐక్యతపై ప్రభావం చూపుతున్నాయని అంగీకరించారు.ఫిబ్రవరి 28న ఇరాన్ లక్ష్యాలపై అమెరికా– ఇజ్రాయెల్ జరిపిన దాడులు, దానికి ప్రతిచర్యగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ జరిపిన ఎదురుదాడులు కూటమిలో తీవ్ర అసహనాన్ని కలిగించాయి. ఇటు ఇరాన్, అటు యూఏఈ రెండూ బ్రిక్స్‌లో సభ్యదేశాలు కావడంతో సమస్య మరింత జటిలమైంది. ప్రస్తుతం బ్రిక్స్ కూటమికి భారతదేశం అధ్యక్షత వహిస్తోంది. ఈ సమయంలో కూటమిని ఏకతాటిపైకి తీసుకురావడానికి భారత్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని, సభ్య దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని జైస్వాల్ తెలిపారు. మార్చి 12న జరిగిన బ్రిక్స్ 'షెర్పా' స్థాయి వర్చువల్ సమావేశంలో కూడా ఈ అంశంపై సుదీర్ఘ చర్చలు జరిగాయని చెప్పారు.గతంలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలతో కూడిన బ్రిక్స్ కూటమి 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈలను చేర్చుకుని భారీగా విస్తరించింది. 2025లో ఇండోనేసియా కూడా ఇందులో చేరింది. ప్రస్తుతం ఈ 11 దేశాల కూటమి బలమైన శక్తిగా ఎదిగింది. ప్రపంచ జనాభాలో దాదాపు 49.5శాతం వాటా ఈ దేశాలదే కావడం గమనార్హం. ప్రపంచ జీడీపీలో 40శాతం వాటాను ఈ దేశాలే కలిగి ఉన్నాయి.

ఇంధన భద్రతే లక్ష్యంగా భారత్ దౌత్యం

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశ ఇంధన అవసరాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు భారత్ అన్ని కీలక దేశాలతో సంప్రదింపులు జరుపుతోంది. గల్ఫ్ సహకార మండలి, ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్‌తో భారత్ నిరంతరం టచ్‌లో ఉందని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. చర్చలు, దౌత్యం ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. తమ ప్రాధాన్యత ఇంధన భద్రత మాత్రమే కాదని, అంతర్జాతీయ వాణిజ్యానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడటం కూడా అని చెప్పారు.

లేని గ్యాస్ కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు

మొదటి పేజీ రువాయి

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల వల్ల అనేక దేశాల్లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ధరలను నియంత్రణలో ఉంచిందని గుర్తుచేశారు. గతంలో రూ. 1,200 వరకు ఉన్న గ్యాస్ ధరను రూ. 900లకు తగ్గించి సామాన్యుడిపై భారం తగ్గించిన ఘనత కేంద్రానిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తూ, తాము నది శుద్ధికి వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాంచందర్ రావు హెచ్చరించారు. మూసీ ప్రాజెక్టు కోసం 50 మీటర్ల బఫర్ జోన్ అవసరమే లేదని, కేవలం ఒక గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం 100 ఎకరాల భూమిని సేకరించాలని చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. గుజరాత్‌లో సబర్మతి ప్రాజెక్టును ఎవరికీ నష్టం కలగకుండా ఏ విధంగా పూర్తి చేశారో ప్రభుత్వం గమనించాలని సూచించారు.

కొండగట్టు వరకు 10 వేల మందితో

మొదటి పేజీ రువాయి

కాలినడకన వస్తానని ఆయన గతంలో ప్రకటించారు. ఆ మాట ప్రకారం, కరీంనగర్ మేయర్ పీఠం దక్కడంతో ఈ యాత్రకు శ్రీకారం చుట్టారు.కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బండి సంజయ్ ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో ఆయన వెంట కరీంనగర్ నూతన మేయర్, కార్పొరేటర్లు, సుమారు 10 వేల మంది కార్యకర్తలు పాల్గొని అంజన్న నామస్మరణతో ముందుకు సాగుతున్నారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. కరీంనగర్ లోకసభ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులందరినీ ఏకం చేస్తూ, విజయానికి కృతజ్ఞతగా ఈ మొక్కును చెల్లించుకుంటున్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు

ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

మొదటి పేజీ రువాయి

నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు.రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు

'ATM'లా మారిపోయింది

మొదటి పేజీ రువాయి

అమిత్ షా పాల్గొని మాట్లాడారు. పంజాబ్ ప్రజలు గతంలో కాంగ్రెస్ పార్టీకి, శిరోమణి అకాలీదళ్, ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశాలు ఇచ్చారని షా గుర్తు చేశారు. 2027లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మాదకద్రవ్యాల వ్యాపారాన్ని నిర్మూలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.మరోవైపు, రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి షా ప్రస్తావించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే ధైర్యం 'ఆప్'నకు లేదని, దాన్ని అరికట్టడంలో కాంగ్రెస్, అకాలీలు ఇప్పటికే విఫలమయ్యాయని విమర్శించారు. అయితే వాటిని రాష్ట్రం నుంచి పూర్తిగా తొలగించగలిగే వారు ఎవరైనా ఉన్నారంటే, అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని షా వ్యాఖ్యానించారు. ఎందుకంటే, తమ ప్రభుత్వం హయాంలో జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశామని, ఉగ్రవాదం కూడా చివరి దశలో ఉందని, నక్సలిజం నేడు అంతిమ దశకు చేరుకుందని షా పేర్కొన్నారు. కాబట్టి, రాబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే రెండేళ్లలో పంజాబ్‌లో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలిస్తామని షా హామీ ఇచ్చారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా పరిశ్రమలు పంజాబ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోతున్నాయని, ఫలితంగా నిరుద్యోగులు పెరుగుతున్నారని షా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో మాన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను (అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం, వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని పెంచడం) నెరవేర్చిందా అని ఆయన ప్రశ్నించారు.ఇదిలా ఉండగా, 2027లో పంజాబ్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అమిత్ షా మాట్లాడారు. ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తే అంతా మార్చి చూపిస్తామన్నారు. గతంలో అకాలీదళ్ సర్కార్‌లో బీజేపీ భాగస్వామిగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు పంజాబ్ ప్రజల ఆశీస్సులు తీసుకునేందుకే తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు.మోగా ప్రాంతం పంజాబ్‌లోని రాజకీయంగా అత్యంత కీలకమైన 'మల్వా బెల్ట్' పరిధిలోకి వస్తుంది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఎన్నికలు జరగనున్న రాష్ట్ర అసెంబ్లీలోని మొత్తం 117 స్థానాల్లో, 69 స్థానాలు ఈ మల్వా బెల్ట్ పరిధిలోనే ఉన్నాయి.

మూసీలో మంచినీరు పారేలా చేస్తామంటే

విపక్షాలు అడ్డుకోవడమేంటి

మొదటి పేజీ రువాయి

ప్రత్యామ్నాయ సిటీగా ఫ్యూచర్ సిటీనీ నిర్మిస్తున్నామని, ఇక్కడ నుండే చెన్నై, బెంగళూరు, ముంబై పూణెను కలుపుతూ హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్, హైవే కారిడార్లు రాబోతున్నాయని అన్నారు. హయత్ నగర్ సాయిబాబా టెంపుల్ (తొర్రూర్ × రోడ్) నుంచి జీ స్కూల్ వరకు సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో 2లేన్ నుంచి 4లేన్ రహదారిగా అభివృద్ధి చేస్తున్న పనులకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇవాళ శంకుస్థాపన చేశారు. సోమవారం నుంచి పనులు మొదలు అవుతాయన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ప్రతి రోజు హైదరాబాద్ – విజయవాడ 10లేన్ల జాతీయ రహదారి విస్తరణపై సంప్రదింపులు జరపడంతో పాటు, సమీక్షలు జరుపుతున్నామని కేంద్రం నుంచి అన్ని రకాల అనుమతులు రావడం కోసం కాస్త ఆలస్యం అయిందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యా, ఇతర పనుల నిమిత్తం ఎక్కువ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి స్థిరపడ్డ వారు ఎక్కువ ఉంటారన్నారు. గతంలో హైదరాబాద్ ఎల్బీనగర్ నుంచి మల్కాపూర్ రోడ్డు కోసం కృషి చేశానన్నారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డెక్కర్ నిర్మాణం రాబోతుందని మంత్రి తెలిపారు.నాగపూర్ లో 8 కిలోమీటర్ల తర్వాత అతిపెద్ద డబుల్ డెక్కర్ నిర్మాణం మన ప్రాంతంలో 6 కిలోమీటర్ల వరకు నిర్మిస్తున్నాం అన్నారు. సుమారు రూ.940 కోట్లతో నిర్మిస్తున్న ఈ డబుల్ డెక్కర్ కారిడార్ లో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.200 కోట్లు చెల్లించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. త్వరలో దీనికి సంబంధించిన సమావేశాలు ఉంటాయన్నారు. ఈ డబుల్ డెక్కర్ కారిడార్‌లో పైన మెట్రో రైలు, నేషనల్ హైవే, కింద స్థానికులు వాహనాలు క్రాస్ చేసేందుకు యాక్సిడెంట్స్ కు ఆస్కారం లేకుండా వెహికిల్ అండర్ పాస్‌లు ఏర్పాటు చేస్తున్నామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వచ్చే నెలలో టెండర్లు పూర్తి చేసి రహదారి విస్తరణ పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని రైల్వే స్టేషన్ కలుపుతూ వేసే మరో రోడ్డు రూ.8 కోట్ల పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు.మూసీ విషజలాలతో బాధపడుతున్న 40 లక్షల మంది బాధితుల గోస చూడండని, తమ నల్లగొండ ప్రజల ఆరోగ్యం గురించి మానవత్వంతో ఆలోచించండని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ విష జలాలతో 30 ఏళ్లకే 60 ఏళ్ల మనుషుల లాగా మారిపోతున్నారని, ప్రజలు కిడ్నీ, క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధులతో సతమతం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ అంటేనే ఫ్లోరైడ్ జిల్లా విషపు జలాల జిల్లా అని పేరుందన్నారు. ఇక్కడి ప్రజల గోసను మానవత్వంతో అర్థం చేసుకోవాలని కోరారు. మూసి పునరుజ్జీవనం చేయాలని ఆలోచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం భవిష్యత్ తరాలకు మేలు చేస్తుందన్నారు. దాదాపు మూడు గంటల ప్రజెంటేషన్ చూసామని, తమ నల్లగొండ ప్రజల కష్టాలు ఎలా తొలగుతాయి అనేది కళ్లకు కట్టినట్లు చూసామన్నారు.

మమత సర్కార్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది

మొదటి పేజీ రువాయి

ప్రయోజనాల కోసం హిందూ శరణార్థులకు పౌరసత్వం కల్పించడాన్ని అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. హిందూ శరణార్థులు తమకు ఓటు వేయరనే కారణంతోనే తృణమూల్ కాంగ్రెస్ ఇలా చేస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలపై టీఎంసీ దాడులకు దిగడం సిగ్గుచేయని మోదీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోన్న, బంగాల్‌కు 'మహా జంగిల్‌రాజ్' పాలనను తీసుకొచ్చిన మమతా సర్కార్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని అన్నారు. నిరంకుశ టీఎంసీ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, 'మార్పు అనే తుపాను'ను ఆపలేదని పేర్కొన్నారు. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లోని భారీ జనసమూహమే ఇందుకు నిదర్శనమన్నారు. బంగాల్‌లో మళ్లీ చట్టబద్ధమైన పాలన వస్తుందని, అప్పుడు దురాగతాలకు పాల్పడిన టీఎంసీ నాయకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.'టీఎంసీ ప్రభుత్వం తాను పనిచేయదు, ఇతరులు పనిచేయడానికి అనుమతించదని, అందుకే బంగాల్‌లో అనేక కేంద్ర పథకాలు నిలిచిపోయాయని' మోదీ ఆరోపించారు. బంగాల్‌లో మార్పు ఆసన్నమైందని గ్రహించిన టీఎంసీ కలవరపడుతోందన్నారు. అందుకే ఈ ర్యాలీకి రాకుండా ప్రజలను అడ్డుకునే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అయితే ఎన్ని వ్యూహాలు పన్నినప్పటికీ ప్రజలు ర్యాలీకి హాజరుకాకుండా మమతా సర్కార్ ఆపలేకపోయిందని ఎద్దేవా చేశారు. అంతేకాదు, టీఎంసీ ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలకు పాల్పడేవారికి రక్షణ కల్పిస్తోందని, ఇందుకు సందేశ్‌ఖలి, ఆర్‌జీ కర్ ఘటనే నిదర్శనమని అన్నారు. టీఎంసీ ప్రజావ్యతిరేక విధానాల వల్ల, చంద్రకోనకు చెందిన బంగాళాదుంప రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించి, టీఎంసీ అన్ని హద్దులూ దాటేసిందని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'టీఎంసీ కేవలం రాష్ట్రపతినే కాదు, దేశంలోని గిరిజనులను, ప్రజలను, రాజ్యాంగాన్ని అవమానించింది' అని విమర్శించారు. బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మోదీ, మమతా సర్కార్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాటు వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ఆయిల్ పామ్‌పంట వేయండి...

మొదటి పేజీ రువాయి

పర్యటించారు. ఈ సందర్భంగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12 వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామని అన్నారు.

30 రోజుల వీసా పొడిగింపు..

మొదటి పేజీ రువాయి

కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలగడంతో భారత్‌లో చిక్కుకుపోయిన విదేశీయుల కోసం వీసా గడువు పెంపు, జరిమానాల మినహాయింపును ప్రకటించింది.దుబాయ్‌లోని భారత కాన్సులేట్ వెల్లడించిన వివరాల ప్రకారం, గడువు ముగిసిన లేదా త్వరలో ముగియనున్న వీసాలు, ఈ–వీసాలను ఉచితంగా ఒక నెల పాటు పొడిగించనున్నారు. ఫిబ్రవరి 28 తర్వాత యుద్ధం కారణంగా అనివార్యంగా భారత్‌లో ఉండిపోయిన విదేశీయులకు ఓవర్‌స్టే పెనాల్టీని కూడా పూర్తిగా మినహాయించారు. ప్రయాణ మార్గాలు పునరుద్ధరించిన తర్వాత వారు తిరిగి వెళ్ళడానికి అవసరమైన ఎగ్జిట్ పర్మిట్లను కూడా ఉచితంగానే జారీ చేయనున్నారు. ఒకవేళ ఎవరైనా సాంకేతిక కారణాల వల్ల వీసా పొడిగింపునకు దరఖాస్తు చేయలేకపోయినా, దానిని నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబోమని అధికారులు స్పష్టం చేశారు. అలాగే, విమానాల దారి మళ్లింపు వల్ల భారత్‌లో దిగే విదేశీయులకు తాత్కాలిక ల్యాండింగ్ పర్మిట్లను కూడా ఉచితంగా మంజూరు చేయనున్నారు.మరోవైపు, ఖతార్ ఎయిర్‌వేస్ ద్వారా సుమారు 500 మంది భారతీయులు సురక్షితంగా దోహా నుంచి కొచ్చి, ఇతర ప్రాంతాలకు చేరుకున్నారు. ఖతార్ గగనతలం పాక్షికంగానే తెరిచి ఉండటంతో విమాన సర్వీసులు పరిమితంగా నడుస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన పేరి వెంకట్ రెడ్డి కిఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

తెలుగుజ్యోతి, మియాపూర్ మర్చి 14: మయూరి నగర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం ఐక్యవేదిక తాత్కాలిక అధ్యక్షులు కే కోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక సభ్యులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని పేరి వెంకట రెడ్డి ఉపాధ్యాయ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి లితెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ రిటైరఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా ఏకీగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పేరి వెంకటరెడ్డి ని ఘనంగా సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారులి. భవిష్యత్తులో ఇలాగే మంచి పనులు చేస్తూ ఉన్నంత స్థాయికి చేరుకోవాలని అభినందించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి పొట్ట చేత పట్టుకొని హైదరాబాద్ పట్టణానికి వచ్చి కూలీ పనులు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తు మియాపూర్ ఎం ఎ నగర్ లో కుటుంబంతో నివాసం ఉంటూ డ్రైవర్ గా పని చేస్తున్న.శర్మందా గత నెల లో రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక నుండి వారి కుటుంబానికి 10,000 ఆర్థిక సహకారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక నాయకులు మరియు మయూరి నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఒక విద్యార్థి జీవితాన్ని మార్చగల శక్తి విద్యలో ఉంది, ఆ విద్యకు సహాయం చేయడం గొప్ప ధర్మం

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి మార్చ్ 14:
ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలోనీ నడిగడ్డ తండాలో నివసించే రవీందర్ నాయక్ కుమారుడు పాత్లవత్ ఓంప్రకాష్ నాయక్ అనే విద్యార్థికి విద్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో, తన సొంత నిధులతో ల్యాప్‌టాప్‌ను, స్థానిక నాయకులతో కలసి అందజేసిన మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ .
లిఈ సందర్భంగా శ్రీకాంత్ .లి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులు చదువులో మరింత ముందుకు సాగాలని, డిజిటల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ,నేటి కాలంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కూడా ఎంతో అవసరమని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఆధునిక విద్యా వనరులను పొందేలా సహకరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, రవీందర్ నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, గోపి నాయక్, సుధాకర్, అబ్రహాం, మోహన్ నాయక్, భీమ్ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ మండలంలోని పంచాయతీల్లో సిసి రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజలు చేస్తూ కొండాపూర్ మండలంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు శనివారం ఎన్ఆర్జిఎస్ నిధులు 68 లక్షల రూపాయలతో అనంతసాగర్ సైదాపూర్ మారేపల్లి ముందేవన్ పల్లి తమ్మలపై తండా శివన్న గూడెం మండల కేంద్రమైన కొండాపూర్ లో సిసి రోడ్ల నిర్మాణం మహిళా సమైక్య భవన నిర్మాణం పనులకు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ భూమి పూజలు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణాల గ్రామాలకు కొత్త కళతో పాటు మట్టి రోడ్ల సమస్య తీరుతుంది అన్నారు వర్షాకాలంలో సీసీ రోడ్లతో బురద లేకుండా గ్రామాల్లో ప్రయాణించడానికి సులువుగా ఉంటుందన్నారు మహిళా సమైక్యలకు మహిళా సమాఖ్యలకు మహిళలకు శాశ్వత బోనాలతో మహిళలు మరింత అభివృద్ధికి తోడ్పడంతో పాటు గ్రామాలలోని మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు పట్టణాలకు దీటుగా గ్రామాలను లక్ష్యంగా ముందుకు సాగుతున్న అన్నారు . ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇవ్వడం రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే కచ్చితంగా మేము ప్రజల పక్షాన పోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం కొండాపూర్ మండలంలో మహిళ సామెక్య భవనానికి పది లక్షలరూపాయలు అంగన్వాడి భవనానికి 10 లక్షలు మంజూరు చేశాం..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట మల్ల గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,గోపులారం డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, డి రామచంద్రయ్య కొండాపూర్ మండలం మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు. సర్పంచులు రాధికా రామా గౌడ్, వినోద్ నర్సింలు ,మస్కు స్రవంతి అమరేందర్ రెడ్డి, సంగీత అనిల్ హరికృష్ణ, అర్జున్ నాయక్ పాటు అధ్యక్షులు విట్టల్ ,గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి, నాయకులు పాండురంగం మాజీజెడ్పీ సభ్యులు, మాణిక్య ప్రభు మాజీ సర్పంచ్ డి నాగయ్య మాజీ అట్రా సిటీ కమిషన్ డైరెక్టర్, ఎండి రుక్నుద్దీన్ కొండాపూర్ మాజీ సర్పంచ్, సత్యం మాజీ సర్పంచ్ ,మాజీ ఎంపిటిసి శ్యామ్ రావు, అరవింద్ రెడ్డి మాజీ సర్పంచ్ జగదీష్ మాజీ సర్పంచి, గోపాల్ నాయక్, కొండాపూర్ మండలం పంచాయతీరాజ్ ఏఈ గారు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రస్తుత తాజా సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగారెడ్డి మిలాద్ గ్రౌండ్లో దావత్ ఏ ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలిస్తున్న జగ్గారెడ్డి తనయుడు టి భరత్ సాయి రెడ్డి.

13 మార్చ్ సంగారెడ్డి తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి
సంగారెడ్డి మిలాద్ గ్రౌండ్లో ఈనెల 15వ తారీఖున విందును ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఈరోజు జగ్గారెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ యువ నాయకుడు తూర్పు భరత్ సాయిరెడ్డి, ఎస్ కె షఫీ హఫీజ్ సంగారెడ్డి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తో ,మరియు సంగారెడ్డి పట్టణ మైనార్టీ ముస్లిం మత పెద్దలతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో సంగారెడ్డి పట్టణంలో గల మిలాద్ గ్రౌండ్లో ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఎస్.కె షఫీ హఫీజ్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 15న ఇఫ్తార్ విందుకు సంగారెడ్డి నియోజకవర్గంలో నుంచి సదాశివ పట్టణం మండలం, మరియు కొండాపూర్ మండలం, కంది మండలం ,సంగారెడ్డి మండలం , సంగారెడ్డి పట్టణం నుంచి,మైనార్టీ సోదరులను భారీ ఎత్తున తీసుకువచ్చి ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కరపత్రాల ద్వారా అన్ని గ్రామాలకు, అన్ని వార్డులకు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పంపించి ఆహ్వాన పత్రికలను అందజేస్తామన్నారు. సుమారుగా 20 వేల నుంచి 25 వేల మంది మైనార్టీ సోదరులను ఈ యొక్క ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్షలు విరమింప చేయుటకు నాలుగు 4, టీం లను నియమించామన్నారు. సంగారెడ్డి కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లు, సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి ఇఫ్తార్ విందుకు వచ్చిన మైనార్టీ ముస్లిం సోదరులకు ఎలాంటి అ సౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమై విజయవంతం చేయాలని తూర్పు జయప్రకాష్ రెడ్డి ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా అందరం కలిసివట్టుగా ఈ యొక్క ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు ముస్లిం మైనార్టీ సోదరులకు ప్రతి రంజాన్ మాసంలో ఇస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఏర్పాట్లు పరిశీలించిన కార్యక్రమంలో సంగారెడ్డి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా ఏ ఇఫ్తార్

గంగారం టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు అందజేసిన మండల తహసిల్దార్ అశోక్.

13 మార్చి 2026 తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి కొండాపూర్.
కొండాపూర్ మండలం గంగారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కొండాపూర్ మండల రెవెన్యూ తహసిల్దార్ అశోక్ ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారు కొండాపూర్ తాసిల్దార్ ను అభినందించి కృతజ్ఞతలు తెలియజేసినారు.

తాళ్లగూడలో కే పెద్ద పండయ్య గౌడ్ 5వ వర్ధంతి సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం చేసిన మండల యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్
షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 14 నందిగామ మండల పరిధిలోని తాళ్లగూడ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ తండ్రి కే పెద్ద పండయ్య గౌడ్ 5వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఎన్ అనాధాశ్రమంలో ఆయన కుమారులు హరి విర్రన్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం చేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద పండయ్య గౌడ్ సేవా భావాన్ని స్మరించుకుంటూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, లవ గౌడ్, శ్రీశైలం, పవన్ గౌడ్, అరివింద్, ప్రేమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ మండల పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన పూజాక్రమాలు నిర్వహించిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్.

13 మార్చ్ తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి కొండాపూర్.
అడుగడుగునా ప్రజల మధ్య ప్రజాభివృద్ధి లక్ష్యంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారి ప్రయాణం ఈరోజు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రైతులకు విద్యుత్ సమస్య అయితేనేమి, రైతుబంధు వేయడంలో అయితేనేమి. మంచి నీరు అందించడంలో ,గత ప్రభుత్వం మిషన్ భగీరథ నీళ్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందిస్తే ,వీళ్లు మంచినీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.రాబోవు రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాలు చేసి ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మేము నిరసనలు ఉద్యమాలు పోరాటాలు చేస్తామని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ తెలియజేశారు.కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో రూపాలు 68 లక్షలతో శంకుస్థాపనలు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట మల్ల గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు విటల్, కార్యదర్శి పి గోవర్ధన్ రెడ్డి, మాణిక్య ప్రభు మాజీ సర్పంచ్, అరవింద్ రెడ్డి మాజీ సర్పంచ్, సత్యానంద మాజీ సర్పంచ్ శ్యామ్ రావు మాజీ ఎంపిటిసి, జగదీష్ మాజీ సర్పంచ్ డీ ,ప్రేమానందం రాష్ట్ర నాయకులు, డి రామచంద్రయ్య మండల ప్రజా ఉపాధ్యక్షులు, రుక్నుద్దీన్ మాజీ సర్పంచ్, కొండాపూర్ మండలానికి చెందిన తాజా టిఆర్ఎస్ సర్పంచులు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినారు.

కొత్తింట్లో చేరిన 'దంగల్' నటి

'దంగల్', 'మిసెస్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి సాన్యా మల్హోత్రా తన సొంతింటి కలను నెరవేర్చుకున్నారు. ముంబైలో కొనుగోలు చేసిన కొత్త ఇంట్లో ఆమె శనివారం గృహప్రవేశ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో సాన్యా గులాబీ రంగు చీరలో, వెండి ఆభరణాలతో సంప్రదాయబద్ధంగా కనిపించారు. ఆమె తల్లిదండ్రులు, సన్నిహితులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాన్యా ఓ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "సంవత్సరాల కలలు, కృషి, ఎదుగుదల ఫలితమే ఈ ఇల్లు. ఓర్పు, నమ్మకం యొక్క ఫలం ఎంత అందంగా ఉంటుందో ఈ ఇంటి ప్రతీ గోడ నాకు గుర్తుచేస్తుంది. నా ఈ ప్రయాణంలో నా కుటుంబం, స్నేహితుల నమ్మకమే నాకు అతిపెద్ద బలం. ఇది కేవలం ఇల్లు కాదు, నా ప్రయాణంలో ఒక చిన్న భాగం" అని ఆమె పేర్కొన్నారు. ఇక సాన్యా సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'బందర్' చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె తొలిసారిగా నటుడు బాబీ డియోల్‌తో స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా 2025 టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది. మే 22న ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు, రాజ్‌కుమార్ రావు సరసన 'టోస్టర్' అనే మరో కామెడీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు.

పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సినీ నటి పూర్ణ

టాలీవుడ్ నటి, 'ఢీ' ఫేమ్ పూర్ణ (షామ్నా ఖాసిమ్) తన అభిమానులతో ఒక సంతోషకరమైన వార్తను పంచుకున్నారు. ఆమె రెండోసారి తల్లి అయ్యారు. ఈ ఉదయం 4.25 గంటలకు ఒక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు సోషల్ మీడియా వేదికగా ఆమె ప్రకటించారు. తన జీవితంలోకి వచ్చిన ఈ చిన్నారి అపురూపమైన కానుక అని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా డెలివరీ సాఫీగా జరిగినందుకు దేవుడికి, ఆసుపత్రి సిబ్బందికి పూర్ణ తన కృతజ్ఞతలు తెలిపారుపూర్ణకు 2022లో దుబాయ్ వ్యాపారవేత్త షానిద్ ఆసిఫ్ అలీతో వివాహం జరిగింది. వీరికి 2023లో బాబు హమ్దాన్ జన్మించాడు. ఇప్పుడు మరోసారి తల్లి అయినట్టు పూర్ణ తీపి కబురు అందించారు. ఈ సందర్భంగా సినీ తారలు, అభిమానులు పూర్ణ దంపతులకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు.

నిర్మాతగా నేను పూర్తిగా నష్టపోయా

సాధారణంగా సినీ పరిశ్రమలో తమ వైఫల్యాలను దాచుకోవాలని చూసే వారు ఎక్కువగా ఉంటారు. కానీ తమిళ నటుడు విజయ్ సేతుపతి మాత్రం తాను నిర్మాతగా మారి తీసిన సినిమాలన్నీ నష్టాలనే మిగిల్చాయని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కేవలం లాభాల కోసం కాకుండా, వైవిధ్యమైన కథల మీద ఉన్న మక్కువతోనే తాను సినిమాలు తీశానని ఆయన స్పష్టం చేశారు. నిర్మాతగా విజయ్ సేతుపతి తన ప్రయాణాన్ని 'సంగుతేవన్' అనే చిత్రంతో ప్రారంభించగా, అది మధ్యలోనే ఆగిపోవడంతో సుమారు రూ. 1.75 కోట్ల నష్టం వాటిల్లింది. ఆ తర్వాత ఆయన తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఆరెంజ్ మిఠాయి, మేర్కు తోడర్చి మలై, జుంగా, లాభమ్ వంటి చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అయినప్పటికీ, మనసుకు నచ్చిన కథలను వెండితెరకు పరిచయం చేశానన్న తృప్తి తనకు ఉందని, ఆ సినిమాల విషయంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన చెప్పుకొచ్చారు. నిర్మాతగా ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే, ప్రస్తుతం ఆయన డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టారు. విజయ్ సేతుపతి నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'కాట్టాన్' అనే వెబ్ సిరీస్ త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.

రణవీర్ తో కలిసి నటించడం నా డ్రీమ్

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టారు. రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్' చూసిన తర్వాత ఆ సినిమా మేకింగ్‌కు తాను ఫిదా అయ్యానని, దర్శకుడు ఆదిత్య ధర్, రణ్‌వీర్ సింగ్‌లతో కలిసి పనిచేయడం తన కల అని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా మితిమీరిన మాస్ ఎలిమెంట్స్ ఉండే చిత్రాలు చూస్తే తనకు నిద్ర వస్తుందని, కానీ 'ధురంధర్' మాత్రం తనను కట్టిపడేసిందని భూమి నిజాయతీగా చెప్పారు. సినిమా కలెక్షన్ల ధోరణిపై కూడా భూమి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలో 'ఓపెనింగ్ వీకెండ్' కలెక్షన్ల ఆధారంగానే సినిమా ఫలితాన్ని నిర్ణయించేస్తున్నారని, దీనివల్ల కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు థియేటర్లలో నిలబడలేకపోతున్నాయని ఆమె విశ్లేషించారు. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు నెమ్మదిగా ప్రేక్షకాదరణ పొందుతాయని, కానీ శుక్రవారం నాటి అంకెలను చూసి జడ్జిమెంట్ ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆమె ఇమ్రాన్ ఖాన్ చాలా కాలం తర్వాత తిరిగి వెండితెరపైకి వస్తున్న 'అధూరే హమ్ అధూరే తుమ్' చిత్రంలో నటిస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223